www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 1 డిసెంబర్ 2025

5

తూర్పుగోదావరి

ముంబైకి మంత్రి కందుల దుర్గేష్ పయనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

డిశంబర్ 1, 2 తేదీల్లో ముంబైలో జరిగే సిఐఐ బిగ్ పిక్చర్ సమ్మెట్-2025లో పాల్గొనేందుకు సినిమాటోగ్రఫీ, పర్యాటక, సాంస్కృతిక మంత్రి ఆదివారం రాజమహేంద్రవరం నుంచి బయలు దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎపిని సినిమా షూటింగ్‌లు, ప్రధాన పర్యటక కేంద్రంగా మార్చడమే ప్రధాన ధ్వేయమన్నారు. దీనిలో భాగంగా పెట్టుబడులను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నామన్నారు. ది ఎఐ ఎరా-బ్రిడ్డింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్ థీమ్‌తో డిసెంబర్ ఒకటి, రెండు తేదీల్లో ముంబాయి జుహూలోని మారియట్ హోటల్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక సిఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025లో పాల్కొనేందుకు ఆయన వెళ్ళారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఈ సమ్మెట్‌లో పాల్గొంటారుఉ.

ఇఎస్‌ఐ ఆసుపత్రిలో మందుల కొరత

- అరకొర సిబ్బందితో కాలయాపన
- కార్మికుల కుటుంబాల అవస్థలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

రాజమహేంద్రవరం కార్మిక బీమా ఆసుపత్రి (ఇఎస్‌ఐ)లో మందుల కొరత వేధిస్తోంది. ఈ ఆసుపత్రి పరిధిలో రాజమహేంద్రవరం, సీతంపేట, లాలాచెరువు, ఇన్నీసుపేట, కడియం, ధవళేశ్వరం, కొవ్వూరు, నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, వేంద్ర డిస్పెన్సరీలు ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో రోజూ 120 వరకూ ఒపి నమోదవుతోంది. నెలకు రూ.20 వేల లోపు వేతనం కలిగిన కార్మికులకు సేవలందించాల్సి ఉంది. దీంతో మందులు లేకపోవడంతో బయట కొనుక్కోవాల్సి వస్తోంది. డాక్టర్లు రాసిన మందుల్లో చాలా మటుకు అందుబాటులో ఉండకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. అధునాతన భవనం అందుబాటులోకి వచ్చినా ఆపరేషన్ థియేటర్ పున్ణప్రారంభం కాలేదు. సంవత్సరాలు గడుస్తున్నా ఇక్కడ శస్త్ర చికిత్సలు చేయట్లేదు. 100 పడకల స్థాయిలో ఆధునిక భవనం, కొన్ని మౌలిక సదుపాయాలు సమకూరినా అత్యాధునిక వైద్య పరికరాలు మాత్రం ఇంకా అందుబాటులోకి రాలేదు. కనీసం 50 పడకల స్థాయిలో ఉండాల్సిన వైద్య సిబ్బంది కూడా లేరు. ఇప్పటికే అత్యవసర వైద్యం శస్త్ర చికిత్సలకు రెఫరల్ ఆసుపత్రులకు పంపిస్తుండటంతో రోగులకు అవస్థలు తప్పట్లేదు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఇఎస్‌ఐ చందాదారులుగా ఉన్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కలిపి సుమారు 7 లక్షల మందికి ఇక్కడ వైద్యం అందించాలి. వైద్య సిబ్బంది కొరతతో ఆపరేషన్ థియేటర్ పున్ణప్రారంభించలేదు. అత్యంత ఖరీదైన శస్త్ర చికిత్సలు మాత్రం జరగట్లేదు. సంవత్సరానికి 600కు పైగా కేసులను ఇక్కడి నుంచి రెఫరల్ ఆసుపత్రులకు పంపుతున్నారు. మందులు ఖాళీ అయి ఆరు నెలలు గడిచినట్టు తెలుస్తోంది. తాజాగా రూ.4 కోట్ల విలువైన 200 పైగా మందుల జాబితాతో ఇండెంట్ రెడీ చేసినట్లు ఇఎస్‌ఐ వైద్య అధికారులుచెబుతున్నారు. ప్రస్తుతం కొద్దిపాటి మందులనే పంపిణీ చేస్తున్నారు. కనీసం కాల్షియం బిళ్లలు సైతం అందుబాటులో లేవు. ఆస్పత్రిలో డాక్టర్లు, నర్సింగ్, పరిపాలన కలిపి 30 మంది ఉన్నారు. కానీ 100 మందికిపైగా ఉండాలి. నూతన ఆస్పత్రిలో 12 మంది పారిశుధ్య సిబ్బంది, ఆరుగురు సెక్యూరిటీ సిబ్బంది మాత్రమే ఉన్నారు. మూడుకుపైగా ఐసియులు, ఆపరేషన్ థియేటర్లు, అత్యవసర వైద్య విభాగాలు ఉండడంతో షిఫ్టుల వారీగా పనిచేయాల్సి వస్తోంది. అందువల్ల 100 మంది వరకూ డాక్టర్లు ఉండాలి. పారిశుధ్య సిబ్బంది 200 మంది వరకూ అవసరం అవుతుంది. కానీ సూపర్ స్పెషాలిటీ సేవలు లేకపోవడంపై విస్మయం వ్యక్తమవుతోంది. ఇక్కడి ఆపరేషన్ థియేటర్‌కు సంబంధించి రూ.1.03 కోట్లతో ఆరు రకాల కొత్త పరికరాలు ఆమోదం కోసం సిఫార్సులు చేశారు. వెంటిలేటర్‌తో కూడిన ఎనస్తీషియా యంత్రం, స్కావెంజింగ్ సిస్టం, సీ ఆర్మ్‌తో కూడిన డబుల్ మానిటర్, కంపార్టబుల్ ఒటి టేబుల్ పవర్ డ్రిల్, కలర్ డాప్లర్, ప్రోబ్స్, కంప్యూటర్ సిస్టంతో కూడిన అల్ట్రా సౌండ్ యంత్రం సమకూరాల్సి ఉంది.

రాజమహేంద్రవరంలో నిర్మాణం పూర్తయిన ఇఎస్‌ఐ ఆసుపత్రి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపిమూర్తి

ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగవు

ప్రజాశక్తి -ఉండ్రాజవరం

ఉపాధ్యాయులను బోధనేతర పనులకు దూరంగా ఉంచాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి బి.గోపి మూర్తి అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన ఉండ్రాజవరంలో నిర్వహించిన యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో సమస్యల గురించి ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సమావేశంలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు అధ్యక్షుడు కె.శ్రీనివాస్ తెలిపారు. గౌరవాధ్యక్షులుగా ఎస్.లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాస్ అధ్యక్షునిగా కె.రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్‌వి.కృష్ణప్రసాద్, అసోసియేట్ అధ్యక్షునిగా కెవిఎల్ శిరీష, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు కె.విజయకుమార్ కోశాధికారిగా, జిల్లా కౌన్సిలర్స్, మండల కార్యదర్శులను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్, కోశాధికారి ప్రసాద్, జిల్లా కార్యదర్శి రమణ, రాష్ట్ర కౌన్సిలర్ పి.వెంకట రాముడు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఎయిడ్స్ నివారణపై అవగాహన

రాజమహేంద్రవరం రూరల్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జిల్లా లెప్రసి అధికారి డాక్టర్ ఎన్.వసుందర తెలిపారు. 'హెచ్ఐవి పరీక్ష చేయించుకోండి, సురక్షితంగా ఉండండి' అనే థీమ్‌తో ఉదయం 9:00 గంటలకు రాజమహేంద్రవరం వై జంక్షన్ నుంచి ప్రభుత్వ అటానమస్ కళాశాల వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు ప్రభుత్వ అటానమస్ కళాశాల సెమినార్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు గోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నారు.

తుపానుతో రైతుల గుండెల్లో గుబులు

ప్రజాశక్తి-గోపాలపురం

తుపాను నేపథ్యంలో రైతన్నలు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలో వందలాది ఎకరాల్లో వరి పంటలు కోతకు రావడంతో రైతులు కోతలు కోస్తూ ఆ ధాన్యాన్ని రోడ్లపై, ఖాళీ ప్రదేశాలలో ఆరబెడుతున్నారు. మరికొన్ని పొలాలు కోతకు సిద్ధంగా ఉన్నాయి. వర్జీనియా పొగాకు సాగుకు వందలాది ఎకరాల్లో రూ.లక్షలు పెట్టి పంట పొలాలు దున్ని చదును చేసి పొగాకు మొక్కలు నాట్లు వేశారు. మరికొన్ని పొలాలు పొగాకు నాట్లు వేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఒక మరోపక్క తుపాను ప్రకటనతో రైతుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దీంతో ఆదివారం మధ్యాహ్నం నుంచి మబ్బులు కమ్ముకున్నాయి. చెదురుముదురు చిరుజల్లులు మొదలయ్యాయి. దీంతో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పోగులు చేసేందుకు తీవ్ర అవస్థలు పడుతూ రంగం సిద్ధం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి తుపానులు, భారీ వర్షాలతో పంట నష్టం జరిగిందని తెలిపారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను ప్రభావంతో పంట పొలాలు పడిపోయి, మునిగిపోయి తీవ్ర నష్టం మిగిల్చిందన్నారు. రూ.లక్షల అధిక వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తున్నామని తెలిపారు.

ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులు

పలు ఎస్‌సి హాస్టల్స్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-గోపాలపురం

హాస్టల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను, రుచికరమైన ఆహారంను అందించి విద్యార్థుల సంఖ్య మెరుగు పరిచేందుకు కృషి చేయాలని డిఎస్‌సిడబ్ల్యుఇఒ ఎండి ఘయాజుద్దీన్ అన్నారు. ఆదివారం మండలంలో ఉన్న పలు ఎస్‌సి హాస్టల్లో ఆయన ఆకస్మంగా తనిఖీ చేశారు. స్థానిక ఎస్‌సి బాలురు హాస్టల్, రేగులగుంట ఎస్‌సి బాలుర హాస్టళ్లను ఆయన తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులకు సంబంధించి రిజిస్టర్‌లు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. రేగులగుంట హాస్టల్‌లో రూ.7 లక్షలతో చేపట్టిన మైనర్ రిపేర్ వర్క్‌లను ఆయన పరిశీలించారు. హాస్టల్లో వంటల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడారు. వసతి గృహాల్లో వసతులపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడారు. వసతి గృహాల్లో పరిశుభ్రమైన వాతావరణం, విద్య, పరిశుభ్రత కల్పించడం ద్వారా విద్యార్థుల పురోగతికి దోహదపడుతుందని అన్నారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు అందించాల్సిన ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్టల్స్ పరిసరాలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. తల్లిదండ్రులకు వసతి గృహాలపై నమ్మకం, విశ్వాసాన్ని పెంచి విద్యార్థుల సంఖ్య పెంచడానికి మెరుగైన విద్యను అందించడానికి కృషి చేయాలని సూచించారు.

నేడు యథాతథంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లా కలెక్టరేట్, డివిజన్, మున్సిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయ స్థాయిల్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ వేదిక ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ వినతిపత్రాలను ముందుగానే ఆన్‌లైన్‌లో Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అర్జీల స్థితి తెలుసుకోవడానికి పౌరులు 1100 నంబర్‌కు కాల్ చేసి వివరాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాత సహాయకుల ఏర్పాటు, రిసెప్షన్ డెస్క్, జిల్లా, మున్సిపల్, మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. వికలాంగులకు అనుకూల సౌకర్యాలు, తాగునీరు వంటి వసతులు సిద్ధం చేయాలని, సిఎంఒ రిపోర్టులు సమయానికి పంపాలని జిల్లా మీకోసం నోడల్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

తుపాను ప్రభావంతో వర్షాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ప్రభావంతో తూర్పు గోదావరి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుండే వాతావరణంలో మార్పు వచ్చింది. సాయింత్రానికి చిరుజల్లులు ప్రారంభం అయ్యాయి. ఈ తుపాను నేరుగా చెన్నై వైపు దూసుకు వస్తుండటంతో ఎపిలోని దక్షణ కోస్తాకు భారీ వర్ష సూచన ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. ఈ తుపాను 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. దీంతో తూర్పు, పశ్చిమ గోదావరి, అల్లూరి, అనకాపల్లి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉంది.

జుహిత గుణకు స్వర్ణం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

స్థానిక లాలాచెరువు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న జుహిత గుణ ఈటానగర్‌లో జరుగుతున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వెయిట్ లిఫ్టింగ్ జాతీయ స్థాయి పోటీల్లో 69 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించింది. నవంబర్ 26 నుండి డిసెంబర్ ఒకటో తేదీ వరకు అరుణాచల్ ప్రదేశ్‌లోని ఈటా నగర్‌లో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఇటీవల కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణ పతకం సాధించిన జుహిత గుణ భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం సాధించడమే తన లక్ష్యమని తెలిపింది. ఆమెను అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్, లాలాచెరువు ఉన్నత పాఠశాల హెచ్ఎం యు.విజయలక్ష్మి, ఆనంద్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల హెచ్ఎం అంకం మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

గోదావరి బాలోత్సవం ముగింపు

- అబ్బుర పరిచిన చిన్నారుల సృజనాత్మకత
- విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

చిన్నారుల కేరింతలు... ముద్దులొలికే మాటలు... అబ్బురపర్చిన చిన్నారుల వివిధ రకాల వేషధారణలు..ఉర్రూతలూగించేలా జానపద నృత్యాలు.. చిన్నారుల్లో నిబిఢకతమైన శాస్త్ర సాంకేతికపరమైన సైన్సు ప్రయోగాలు.. కోలాటాల మధ్య గోదావరి బాలోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. శనివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన గోదావరి బాలోత్సవంలో ఆదివారం సాయంత్రం వరకూ వేలాది మంది చిన్నారులు వివిధ రంగాల వారీగా తమలో ఉన్న సృజనాత్మకతలను వెలికి తీసేందుకు ప్రయత్నాలు చేశారు. మొత్తంగా 2 రోజుల పాటు సుమారు 10 వేల మందికి పైబడి చిన్నారులు పాల్గొన్నారు. దాదాపు 100 మంది వివిధ విభాగాలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

గోదావరి బాలోత్సవంలో తమ ప్రతిభను చాటుకునేందుకు చిన్నారులు క్లాసికల్ డాన్స్, సైన్సు ప్రయోగాలు, గణిత పజిల్స్, జానపద నృత్యాలు, కోలాటం, లఘునాటికలు, జానపద గీతాలాపన, దేశభక్తి గీతాలాపన, విచిత్ర వేషధారణలు, బుర్రకథలతోపాటు, కార్టూన్లు, మట్టితో బొమ్మల తయారీ, చిత్రలేఖనం పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో చిన్నారుల సంఖ్యతోపాటు, వారి తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొనడంతో ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ఆవరణ పండగ వాతావరణం నెలకొంది.

విజేతలకు బహుమతుల ప్రదానం

రెండు రోజులుగా నిర్వహించిన గోదావరి బాలోత్సవంలో చిన్నారులకు వివిధ రంగాల వారీగా జూనియర్స్, సీనియర్స్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. బహుమతుల ప్రదానం కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు, అపుస్మా జిల్లా కార్యదర్శి పి.కల్యాణ్ రెడ్డి, ఇండియన్ నేవీ కెప్టెన్, ప్రముఖ చిత్రకారులు దామెర్ల రామారావు మనవడు డేన్నిస్ దామెర్ల, స్వామి యాడ్స్ అధినేత జి.భాస్కర్, అమరావతి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.క్రాంతికుమార్, గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తులసి, గోదావరి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి దాసరి సాయిబాబా, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంల సంఘం నాయకులు కోలా సత్యనారాయణ, తదితరుల ద్వారా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహూ మాట్లాడుతూ రెండు రోజులపాటు గోదావరి బాలోత్సవం ఎంతో ఉత్సాహపూరిత వాతావరణవంలో జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, కళారంగాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. అందుకు గోదావరి బాలోత్సవం దోహదం చేస్తుందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం విద్యతోపాటు, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం ఆర్గనైజర్స్ నవీనకుమారి, ఆనంద్, వినోద్, పట్నాయక్, మురళి, అంజలి, గొల్లపల్లి సత్యనారాయణ, బుద్ధా శ్రీనివాస్, విజయ్‌బాబు, రాజేష్, భాస్కర్ పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలైన విద్యార్థులు ముఖ్య అతిథులు

ఆకట్టుకున్న విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు

హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

కార్టూన్ 'నిజం'



రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి-కొవ్వూరు

పెనకనమెట్ట మడుగు నుంచి కుమారదేవం వెళ్లే రోడ్డు మార్గానికి ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.2.70 కోట్ల నాబార్డు నిధులు వినియోగించి తారు రోడ్డు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా ఈ రోడ్డు మార్గంలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఉండడంతో నిత్యం రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దొమ్మేరు కుమారదేవం పెనకనమెట్ట రైతులు ఈ రోడ్డు మార్గాన్నే వినియోగిస్తున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమని రామకృష్ణ, ఎఎంసి చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, కెవికె.రంగారావు, సొసైటీ అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ముప్పిడి

సొసైటీ అధ్యక్షులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-చాగల్లు

మానవత స్వచ్ఛంద సేవాసంస్థ నవంబర్ నెలాఖరు ఆదివారం సమావేశం ఊనగట్ల మానవత సభ్యులు సహకారంతో నందిగం వెంకటకష్ణావు విశ్రాంతి మందిరం ఆవరణలో ఆదివారం నిర్వహించారు. మానవత అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆళ్ళ హరిశ్చంద్రప్రసాద్ (హరిబాబు), కలవలపల్లి సొసైటీ అధ్యక్షుడు అబ్బూరి సీతయ్య, పసివేదల సొసైటీ అధ్యక్షుడు గారపాటి రామచంద్రరావు, ఊనగట్ల సొసైటీ అధ్యక్షుడు బొల్లిన నాగేంద్రను ఘనంగా సన్మానించారు. మీనానగరం గ్రామానికి చెందిన పుల్లూరి దివ్య ఆర్థిక ఇబ్బందులతో చదువుకు ఆటంకం కలుగుతుందని తెలుసుకున్న మానవత ప్రెసిడెంట్ ప్రసాద్ రు.5 వేల చెక్కును అందజేశారు. మానవత సభ్యులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు రాంబాబు, తదితరులు

పెంచలయ్య హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి -నిడదవోలు

నెల్లూరు జిల్లాలో గంజాయి డ్రగ్ మాఫియా చేతిలో హత్యకు గురైన అభ్యుదయ యువ కళాకారుడు, సిపిఎం నాయకుడు కామ్రేడ్ పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలని సిపిఎం ఆధ్వర్యాన ఆదివారం ఆందోళన నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జువ్వల రాంబాబు ఆధ్వర్యాన అమరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నెల్లూరు జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలతో యువకులను ప్రజలను చైతన్య పరుస్తున్న యువ కళాకారుడు, సిపిఎం నాయకుడు పెంచలయ్య తన పిల్లలతో కలిసి వస్తుండగా ఆయనపై నడి రోడ్డుపై దాడికి దిగి కత్తులతో వెంటాడి దారుణంగా హత్య చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జి.డానియల్, టి.ఫ్రాన్సిస్ రాజు, టి.బాబు, టి.మహేష్, టి.ప్రవీణ్, గండి రాంబాబు పాల్గొన్నారు.

నగరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

రాజమహేంద్రవరం నగరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం స్థానిక 39వ వార్డు వాంబే కాలనీలో ఆయన పర్యటించారు. లింగంపేట వాంబే గృహ సముదాయానికి మౌలిక సదుపాయాలు లేవని, నీటి మోటర్ సక్రమంగా పని చేయడం లేదని స్థానికులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాంబే కాలనీకి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై సంబంధిత అధికారులు పరిశీలన చేసి, సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వాంబే కాలనీలో సెప్టిక్ ట్యాంక్‌ల సమస్య, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఒకటో వీధిలో నిర్మిస్తున్న సిసి రోడ్డును త్వరగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఆదిరెడ్డి వెంట వార్డు ఇన్‌ఛార్జి యాళ్ల ప్రదీప్, టిడిపి నాయకులు, కార్పోరేషన్ అధికారులు ఉన్నారు.

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

తూర్పు గోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం రాజమహేంద్రవరంలోని పిరమిడ్స్ ఫుడ్స్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వర రావు అధ్యక్షతన అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా కర్రి వెంకటరెడ్డి, కార్యదర్శిగా ఉండవల్లి విఎస్ఎన్.మూర్తి, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన యూనియన్ కార్యవర్గం

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి భార్యకు గాయాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తోటపేట గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా భార్యకు గాయాలు చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. తాడిపల్లి గ్రామానికి చెందిన మాధవరపు అయ్యన్న(74) తన భార్య అనంతలక్ష్మితో కలిసి మోపెడ్ మోటార్ సైకిల్‌పై ద్రాక్షారామం వస్తున్నారు. తోటపేట వద్ద వెనుక నుంచి కొప్పిశెట్టి చంద్రశేఖర్, రాయుడు శ్రీను మరో మోటారు సైకిల్‌పై వస్తూ అయ్యన్న, అనంతలక్ష్మి వెళుతున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టారు. రోడ్డుపై పడిన పోయిన అయ్యన్న తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతనిని వెంటనే రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య అనంతలక్ష్మికి గాయాలు కాగా ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ద్రాక్షారామం అడిషనల్ ఎస్ఐ వెంకటేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

జె.కొత్తూరులో నిర్వహి స్తున్న పేకాట శిబిరంపై ఆదివారం ఎస్ఐ టి.రఘునాథరావు, సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.5,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చేశారని సిఐ వైజర్.శ్రీనివాస్ తెలిపారు.

బైకు పైనుంచి పడి తండ్రీ కుమార్తెలకు గాయాలు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని ముగ్గళ్లలో రాజమహేంద్రవరం-సీతానగరం రహదారిపై ఆదివారం చోటు చేసుకున్న ప్రమాదంలో బైక్ పైనుంచి పడి తండ్రి, ఇద్దరు కుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డుపై ధాన్యం ఆరబోయగా, దానికి అడ్డుగా ఉంచిన కర్రలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ముగ్గళ్లకు చెందిన బొల్లిన లక్ష్మణరావు తన కుమార్తెలు వీరలక్ష్మి, హర్షితతో కలిసి బైకు పై వెళుతున్నారు. ముగ్గళ్ల వద్ద రహదారిపై రైతులు ధాన్యం ఆరబోసి, వర్షం పడుతుండటంతో టార్పాలిన్ కప్పి, గాలికి ఎగిరిపోకుండా రాళ్లు పెట్టారు. దుంగలు, కర్రలను అడ్డుగా ఉంచారు. లక్ష్మణరావు బైకు కర్రలపైకి ఎక్కడంతో అదుపు తప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో తండ్రి, ఇద్దరు కుమార్తెలకు ముఖానికి, చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

వ్యాన్ బోల్తా పడి పలువురికి..

ప్రజాశక్తి - సీతానగరం

పోచమ్మ గండికి వెళ్లి తిరిగి వస్తున్న యాత్రికుల వ్యాన్ బోల్తా పడి పలువురు గాయపడ్డారు. సీతానగరం దేవీపట్నం మండలాల సరిహద్దులోని పురుషోత్తపట్నం సత్యసాయిబాబా డ్రింకింగ్ వాటర్ సమీపంలో ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. యాత్రికులు ప్రయాణిస్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వ్యాన్ డ్రైవర్ మద్యం సేవించి నియంత్రణ కోల్పోవడం వల్లనే ఈ సంఘటన జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్స్‌లో సీతానగరం పిహెచ్‌సికి తరలించారు. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం వారిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బైకు పైనుంచి పడి ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం చెందిన ముగ్గురు యువకులు బైకు పైనుంచి పడి గాయాల పాలైన సంఘటన ఆదివారం సూర్యనారాయణపురం సర్వీస్ రోడ్డులో చోటు చేసుకుంది. ధాన్యం బరకాల కింద ఉన్న రాళ్లను గుర్తించలేక బైక్ ప్రమాదానికి గురయింది. స్థానికులు గాయపడిన యువకులను రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా దుర్గమ్మ తీర్థం

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరులో ఉన్న విజయ దుర్గమ్మ ఆలయం వద్ద అమ్మవారి తీర్థ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలమూరు మండలంతో పాటు కడియం, ఆత్రేయపురం, రావులపాలెం మండలాలకు చెందిన రైతులు కుటుంబ సభ్యులతో అక్కడికి తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకు న్నారు. ఆలమూరు ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. యువనేత బండారు సందీప్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈయనకు స్థానిక టిడిపి నాయకుడు గోవిందరాజు దూలం రాంబాబు తదితరులు ఘన స్వాగతం పలికారు.

త్రినాథ్‌రావు దంపతులకు చిత్రపటం అందజేత

వీరేశ్వరస్వామిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ఆర్‌జెసి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మురమళ్ల శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వర స్వామిని రాజమహేంద్రవరం దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాథ్‌రావు దంపతులు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. తొలుత వీరికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి వి.సత్యనారాయణ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు యనమండ్ర సుబ్బారావు,పేటేటి శ్యామల కుమార్ ప్రత్యేక దర్శనం చేయించారు. త్రినాథ్‌రావు దంపతులకు స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

'ప్రజాశక్తి'తో పౌరసరఫరాల సంస్థ డిఎం దేవుల నాయక్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవుల నాయక్ అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి (75 కిలోలు బస్తా) రూ.1792, సాధారణ రకానికి రూ.1777 కనీస మద్దతు ధరను అందిస్తోంది. 'ప్రజాశక్తి' ముఖాముఖీలో ఆయన మాట్లాడారు.

ధాన్యం సేకరణ లక్ష్యం ఎంత..?

కాకినాడ జిల్లాలో 269 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ వేగవంతంగా జరుగుతుంది. ధాన్యాన్ని ఎంతైనా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రత్యేకంగా లక్ష్యం అంటూ ఏమీ లేదు. యంత్రాల ద్వారా కోసిన ధాన్యం కొంత పచ్చిగా ఉంటుంది. తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉండకూడదు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేని పరిస్థితుల్లో రైతులు యంత్రాల ద్వారా కోతలను తాత్కాలికంగా నిలుపుదల చేసుకోవాలి.

ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారు.?

ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 20 ఆర్‌ఎస్‌కెల ద్వారా 15,990 మంది రైతుల నుంచి రూ.195 కోట్ల విలువైన సుమారు 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం. వారికి ఇప్పటి వరకు రూ.194 కోట్లు సొమ్ములు కొనుగోలు చేసిన 24 గంటల లోపే చెల్లించాం. సరిపడా గోనె సంచులు మిల్లర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి. అవసరమైన కాటాలు, తేమ యంత్రాలు ఉన్నాయి. కల్లాల్లోనే కాటా వేస్తారు.

ఫిర్యాదులు ఎలా చేయాలి.?

ప్రస్తుతం ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఫోను ద్వారా తమ దృష్టికి తీసుకురావచ్చు. రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ 1967 నంబరుకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఫోను చేసి సమస్యలను తెలియజేయవచ్చు.

ప్రయివేటు వ్యాపారులకు అమ్మకాలు నిజమేనా.?

ప్రభుత్వం విధించిన నిబంధన మేరకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నాం. రైతులు ఎవరూ ప్రయివేటు వ్యక్తులకు తక్కువ ధరకు అమ్ముకుని మోసపోవద్దు అని అవగాహన కల్పిస్తున్నాం. ఏ రైతు కూడా నాణ్యతా ప్రమాణాల ప్రకారం ఉన్న తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదు. దళారులు, మిల్లర్ల చేతిలో నష్టపోకూడదు. ఆర్‌బికెల ద్వారా ఎటువంటి మోసాలకు తావు ఉండకూడదు.

నిబంధనలు ఏమిటీ.?

ఇ-పంట నందు నమోదు చేసుకొని ఇకెవైసి పూర్తి అయిన రైతులు, తమ ధాన్యాన్ని విక్రయించడానికి సిద్ధమైన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయబడును. రైతు తాము అమ్మ దలచిన ధాన్యాన్ని వాట్స్ యాప్ ద్వారా కూడ షెడ్యూల్ చేసుకోవచ్చు. అందుకు గాను రైతు తమ వాట్స్ యాప్ ద్వారా నెం:7337359375కు హాయ్ అని పంపి షెడ్యూల్ చేసుకోవాలి. అంతే కాకుండా తమ అభిప్రాయాన్ని తెలియచేయవచ్చు.

సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా.?

ఆర్‌ఎస్‌కెలోని టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతను పరిశీలించడానికి రైతు కల్లం వద్దకే వెళ్తున్నారు. వారు ఏ రోజు వస్తారో కూపన్ ద్వారా తెలియపరుస్తారు. రైతులు ఆర్‌ఎస్‌కె నుంచి కూపన్ కచ్చితంగా తీసుకోవాలి. భారత ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను అనుసరించి నాణ్యతా ప్రమాణ పరీక్షలను (అంటే వ్యర్థ పదార్థాలు, రంగు మారిన, కుచించుకుపోయిన, తక్కువశ్రేణి గింజలు, లేదా కేళీలు, తేమ పరీక్ష) నిర్వహించి నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు. లేనిచో రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు లోబడే విధంగా మెరుగుపరచి సిద్ధం చేసుకోవాలి. రైతు విక్రయించిన ధాన్యాన్ని వాటి విలువ తదితర వివరాలతో రశీదును కొనుగోలు సమయంలో ఇవ్వడం జరుగుతుంది. రశీదు కచ్చితంగా తీసుకోవాలి.

వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేస్తున్నారా.?

కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు వాహనాలలో ఎగుమతి చేసిన దగ్గర నుంచి రైస్ మిల్లు వద్ద దిగుమతి అయ్యేవరకు జిపిఎస్ పరికరం ద్వారా ట్రాక్ చేయబడుతుంది. కనుక వాహన యజమానులు తమ వాహనాలకు జిపిఎస్ పరికరాన్ని తప్పనిసరిగా అమర్చి మాత్రమే ధాన్యం రవాణా చేయాలి. ధాన్యం విక్రయించిన రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలలో డబ్బులు నేరుగా జమ చేయబడతాయి.

రవాణా హమాలీ ఛార్జీలను ఎప్పుడిస్తారు.?

రైతు గోనె సంచులు కానీ, హమాలీలు కానీ, రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం పైకాన్ని నేరుగా రైతు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుంది. పై సేవలకు ప్రభుత్వం చెల్లించే సొమ్ము వివరాలు మీ రైతు సేవా కేంద్రంలో తెలుసుకోవచ్చు.

దాళ్వా సాగుకు రైతులు సన్నద్ధం

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో రాబోయే దాళ్వాలో 3500 హెక్టార్లల్ల వరి పంట సాగుకు సిద్ధం చేశారని, ప్రస్తుతానికి 10 హెక్టార్లలో నారుమళ్లు వేశారని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.గోపాలకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఎంటియు 1121 రకం సాగు చేస్తున్నారని, విత్తనానికి సుడోమోనోస్ అనే బ్యాక్టీరియా పొడితో విత్తన శుద్ధి చేసుకుంటే నారుమడిలో బ్యాక్టీరియా ఎండు తెగులు, దుబ్బు చావు తెగుళ్ల ఆశించకుండా అరికట్టవచ్చన్నారు. ఆకుమడిలో తప్పనిసరిగా కార్బండిజం పొడితో శిలీంద్ర నాశిని మందు పిచికారీ చేసుకోవాలని ఆయన సూచించారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా జడ్జి

ప్రజాశక్తి-దేవరపల్లి

మండలంలోని గొల్లగూడెంలో ఉన్న లగడపాటి రామలక్ష్మమ్మ రామానాయుడు వికలాంగులు, వృద్ధుల ఆశ్రమాన్ని కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.అనురాధ బుధవారం సందర్శించారు. ఆశ్రమంలో ప్రస్తుతం కొనసాగుతున్న వసతి, భోజనం, వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఆమె, ఆశ్రమ నిర్వాహకులతో ఆశ్రమ అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమ అభివృద్ధికి కావాల్సిన సౌకర్యాలు, అవసరాలు ఏమైనా ఉంటే కొవ్వూరు కోర్టు తరఫున పూర్తి సహకారం అందిస్తామమని జడ్జి అనురాధ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎస్ఐ పి.మనోహర్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, న్యాయవాదులు, ఎండివి.ప్రసాద్, ఎం.వెంకటేష్, కె.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కాపవరం వద్ద పంటచేల ను పరిశీలిస్తున్న ఎడిఎ తదితరులు

చేలలో వర్షం నీటిని వెంటనే తొలగించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

దిత్వా తుపాను నేపథ్యంలో రైతులకు మండల వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ.నాగ కుమార్ కొన్ని సూచనలను అందజేశారు. తుపానుకు, భారీ వర్షాలకు పడిపోయిన పంటచేలలో నీటిని వెంటనే ఎప్పటికప్పుడు తొలగించాలని తద్వారా పంట నీట మునిగిపోకుండా కాపాడుకోవచ్చని ఆయన రైతులకు సూచించారు. అదేవిధంగా అమ్మకానికి సిద్ధం చేసుకున్న ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పి కాపాడుకోవాలన్నారు. తడిసిన ధాన్యం రంగు మారకుండా కల్లు ఉప్పు, పొడిఊకతో కలిపి ఉంచడం వల్ల పాడవకుండా ఉంటుందని ఆయన వివరించారు. అదేవిధంగా పడిపోయిన పంట చేలలో మొలకలు రాకుండా ఎకరాకు 20 కేజీలు చొప్పున ఉప్పు ద్రావణం వరి కంకులపై చల్లుపోవడం ద్వారా తడిసిన పడిపోయిన వరి చేలలో మొలకలు రాకుండా ధాన్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. అదేవిధంగా పల్లప్రాంతాల్లో ఉన్న ధాన్యాన్ని ఎగువ మేరక ప్రాంతాలకు తరలించుకుని ధాన్యం రాశులను సంరక్షించుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు తుపానుకు పడిపోయిన పలు పంట చేలను నాగ కుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయన పలు జాగ్రత్తలను తీసుకోవాలని వివరించారు.

వాతావరణ మార్పులతో రైతుల ఆందోళన

ప్రజాశక్తి - మామిడికుదురు

దిత్వా తుపాను ప్రభావంతో జిల్లాలో ఈదురుగాలులతో పాటు వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.వరి కోతలు పూర్తయిన చోట్ల రైతులు ధాన్యాన్ని బరకాలతో కప్పి ఉంచారు కొన్నిచోట్ల పనలపై ఉంది. తుపాను ప్రభావం పెద్దగా లేనప్పటికీ అనుకోకుండా వర్షాలు ఎక్కువగా కురిస్తే తీవ్రం గా నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు యంత్రాలతో కోసిన గడ్డి తడిస్తే ఎందుకు పనికిరాదు. వరి చేలో ఉండిపోవడంతో ఏకధాటిగా పడుతున్న చిరుజల్లులతో పశుగ్రాసం కాపాడు కోవడం కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. ఎండు గడ్డిని కట్టలుగా కట్టి ట్రాక్టర్లపై సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు.

ద్రాక్షారామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మన్లు

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ల సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం జిల్లాలోని మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రైతులకు ఉపయోగపడే పుంతరోడ్లు, వ్యవసాయ పరికరాలు, రైతులకు అవసరమైన సదుపాయాలు, అలాగే జిల్లాలోని మార్కెట్ కమిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంపై చర్చించారు. రాష్ట్రస్థాయి ఎఎంసి ఛైర్మన్ల సమావేశం డిసెంబర్ 7న మంగళగిరిలో నిర్వహించనున్నారు. ఆ సమావేశంలో జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు మొంథా తుపాను వల్ల జరిగిన పంటనష్టం, ఇన్‌పుట్ సబ్సిడీ, అన్నదాత సుఖీభవ, మార్కెట్ కమిటీల అభివద్ధి వంటి అంశాలు అక్కడ ప్రస్తావించాలని ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్లు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, అధికారి జయలక్ష్మి (అమలాపురం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్), చిట్టూరి శ్రీనివాస్ (అంబాజీపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్), పెనుమల్ల లక్ష్మి (నగరం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్), మండపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఓగూరి భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

విద్యార్థులు వక్తిత్వ వికాశం, సత్ప్రవర్తన, కేరీర్ గైడెన్స్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కిఫి హాస్పిటల్ డాక్టర్ కరుటూరి సుబ్రహ్మణ్యం సూచించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో, వై.జంక్షన్‌లో ఉన్న వసతి గృహాలను ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆయా వసతి గృహాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటున్నామన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించి, సంస్కారవంతమైన ప్రవర్తన అలవడుతుందని తెలిపారు. ఉన్నత విద్య ఉద్యోగావకాశాలపై అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిసి డబ్ల్యుఒ ముత్యాల సుబ్బారావు, హెచ్‌డబ్ల్యుఒ అబ్దుల్ సుకూర్, వై.శ్రీనివాసరావు, కె.సుందరమ్మ, వైద్యులు, అధ్యాపకులు, వసతి గృహాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు భవన నిర్మాణానికి ఆదిఆరం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు భూమి పూజ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తన హయంలోనే పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేశానన్నారు. ఇప్పుడు నిర్మాణం ప్రారంభం కావడం శుభపరిణామమని అన్నారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కొత్తపేట జెఎసి డేవిడ్ రాజు, మండల జెఎసి సభ్యులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతి రథానికి రూ.లక్షా 50 వేల విరాళం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండల మానవత శాఖ నవంబర్ నెల సమావేశం ఆదివారం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పలపాటి శ్రీనివాస్ అధ్యక్షతన దమ్మెన్నులో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి స్కూల్ హెచ్‌ఎం వెలగల సూర్య భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. మానవతా సభ్యురాలు ఫణితిని పార్వతి మానవత శాంతి రథానికి రూ.లక్షా 50 వేల విరాళం ప్రకటించినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. 31 మంది సభ్యులు హాజరైన ఈ కార్యక్రమంలో భాగంగా మానవత శాఖ పక్షాన 8 మంది నిరుపేదలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

కొనసాగిన 'బౌద్ధ' రథ యాత్ర

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బౌద్ధ స్తూప ప్రచార రథ యాత్ర ఆదివారం ముమ్మిడివరం టౌన్, కోమాన పల్లి, అన్నంపల్లి, కర్రీ వాని రేవు, కొత్తలంక, చిన కొత్తలంక, అయినాపురం తదితర గ్రామాల్లో అదుర్రు ప్రాచీన బౌద్ధ స్తూప ప్రచార రథ యాత్ర కొనసాగింది. ఈ యాత్రకు బౌద్దులు, బౌద్ధ అనుచరులు అంబేద్కరియులు గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. ఈ రథ యాత్రనుద్దేశించి అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సమాజాభివృద్ధి కావాలంటే బౌద్ధమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకట్రావ్, కెఎస్‌ఎన్.మూర్తి, కవి, కాశి బాల మునికుమారి, బౌద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోతులతో కపిలేశ్వరపురం - అంగర ఆర్‌అండ్‌బిరహదారి

గోతులమయంగా రహదారి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం నుంచి అంగర వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. పలుచోట్ల రహదారి గోతులు పడింది. వాటిలో వర్షం నీరు నిలిచిపోవడం తో రహదారి మార్గం కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి మీదిగా ప్రయాణాలు చేయాలంటే వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ రహదారి మీదుగా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లాలన్న, ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలన్న ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఆ శాఖ అధికారులు పట్టించుకుపోవడం పట్ల వాహనదారులు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిలో గోతులు పూడ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు.

నీటి వాడకంపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రి మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రత్నంపేట ఏరియాలో నీటి వాడకంపై ఆదివారం ప్రజలకు అవగాహన కల్పించారు. రాజమహేంద్రి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో రత్నంపేటలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. కళాశాల ప్రిన్సిపల్ ఎంకెఎస్.ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో చాలా రాష్ట్రాల్లో నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మన జిల్లాలకు మాత్రం గోదావరి నది ఉం డడం వల్ల నీటికి కొరత ఉండడం లేదని కానీ మనం జాగ్రత్తలు పాటించకుండా నీటిని వృథా చేస్తే మనకి కూడా నీటి కొరత ఏర్పడే ప్రభావం ఉందన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పిఒ దంటు వీరవెంకట్రావు, లక్ష్మీ ప్రవీణ, సిబ్బంది మౌనిక, శాంతి, సురేష్ పాల్గొన్నారు.

రూ.100 స్టాంపులకు కృత్రిమ కొరత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్టాంపు వెండర్లు రిజిస్ట్రేషనలకు వినియోగించే రూ.100 స్టాంపులకు కృత్రిమ కొరత సష్టించి, వినియోగధారుల నుండి అధిక ధరలకు విక్రయి స్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో పలువురు స్టాంపు వెండర్లు రూ.100 స్టాంపులకు కృత్రమ కొరత సష్టించి విక్రయిన్నారని. ఇటీవల ప్రతి రిజిస్ట్రేషన్‌కు వంద రూపాయలు స్టాంపులు మాత్రమే వినియోగిస్తుండటంతో, వెండర్లు దీనిని అసరాగా తీసుకుని రూ. 100 స్టాంపునకు రూ.100 నుంచి రూ.200 వసూలు చేస్తున్నారని పలువురు భాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి స్టాంపులను సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనే స్టాంపుల అమ్మకాలు జరపవలసి ఉన్నప్పటికీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులకు వద్దకు స్టాంపుల కోసం వెళ్తే వెండర్ల వద్ద తీసుకోవాలని సిఫార్సు చేయడం గమనార్హం. దీనికి తోడు గత కొంత కాలంగా జిల్లా రిజిస్టర్ కార్యాలయం నుంచి సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు స్టాంపుల సరఫరా లేకపోవడంతో వెండర్ల అక్రమ వసూళ్లకు అడ్డు లేకుండా పోతోందని, వీటికి అడ్డు కట్ట వేయాలంటే తక్షణమే రూ. 100 స్టాంపులను సరఫరా చేసి, అధిక వసూళ్ల భారీ నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

కవి సమ్మేళనం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో కవి సమ్మేళనం ఏర్పాటు అభినందనీయమని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాలమందిరం(సంధిపూడి), సాహితీ గోదావరి (రామచంద్రపురం) సంయుక్త నిర్వహణలో ఏర్పాటుచేసిన కవి సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన అఖండ భారతావనిలో ఏ కార్యక్రమం అయినా వందేమాతరంతో మొదలుపెట్టడం అనవాయితీ అన్నారు. వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కవితల పోటీలు ఏర్పాటు చేసి బహుమతులను అందజేసే కార్యక్రమానికి ఆహ్వానించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కవి సమ్మేళనం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడమే గొప్ప విషయమన్నారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు వ్యాసరచనల పోటీలు ఏర్పాటు చేయడం ద్వారా స్ఫూర్తిని పంచాలన్నారు. అనంతరం విజేతలను సత్కరించి బహుమతులను అందజేశారు. నిర్వాహకులు ఎంఎల్ఎ బండారును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనపర్తి టిడిపి పరిశీలకులు ఆకుల రామకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ నడింపల్లి సీతారామరాజు, సాహితీ గోదావరి అధ్యక్షుడు ర్యాలీ శ్రీనివాస్, బాల మందిరం అధ్యక్షుడు కృష్ణ శ్రీ, మండల టిడిపి అధ్యక్షులు ఈదల సత్తిబాబు, సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, కవులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్ష

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పథకానికి సంబంధించిన ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్ష నిర్వహించారు. ఎపి స్కూలు అసిస్టెంట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నమూనా పరీక్షకు మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి ఎనిమిదవ తరగతి చదువుతున్న 52 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష నిర్వహణ ను ఉపాధ్యాయులు కెవివి.సత్యనారాయణ, ఎ.రాంబాబు, గోవింద కుమార్‌లు పర్యవేక్షించారు.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం

E.P.No.143/2025 in O.S.No.1046/2019

Between:-

Kadimi Mahesh Son of Yesudas, aged 35 years, resident of D.No. 37-1-10, Sivaram lab back side, innespeta Rajamahendra varam, E.G.Dt. ...Decree Holder

And

Nalla Lakshman Rao son of Surya rao, Hindu, aged 54 years, resident of D.No.16-35/1, Gollapeta, Dowleswaram, Rajama hendravaram rual, E.G.Dt ...Judgment Debtor

పై నంబరు E.P. లో JDR అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.24-12-2025సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P.లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P.ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఎ.సాయి కిరణ్ కుమార్
అడ్వకేట్
రాజమండ్రి | రాజమండ్రి
01-12-2025 | సెల్.9703331555

PUBLICATION IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE JUNIOR DIVISION AMALAPURAM

OS.No.230/2020

Between

Bank of Baroda, Amalapuram branch Rep by its Senior Manager cum GPA Holder (Previously Vijaya Bank) **...Plaintiff**

And

Kollati Sai Sree, W/o. Bharath Kumar D.No 8-182, Near Vinayaka Temple, Vetlapalem Katrenikona Mandal-533434 **...1st defendant**

The above named plaintiff has instituted the above suit for recovery of the suit amount against you, and the same stands posted to **26-12-2025** at **10.30 A M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at **10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

(by the Orders of the Hon'ble court)

DVVS Murthy
Advocate,
Amalapuram | Amalpuram
Dt.30-11-2025 | Cell.98483 44577

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్‌డివిజన్) అమలాపురం వారి కోర్టులో

EP.No.3/2023, O.S.No.170/2012

Between:-

పెమ్మిరెడ్డి సురేష్ ... Dhr

And

మొల్లేటి నరసింహామూర్తి ...JDR
S/o వీరంశెట్టి, వ్యాపారం, అమ్మనఅగ్రహారం, H/o గొల్లవిల్లి ఉప్పలగుప్తం మండలం.

ఈ నెంబరు JDR DHR కు చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని వేలంనకు తీసుకొని వచ్చుచున్నారు. సదరు వేలం ది 15-12-2025 తేదికి వాయిగా అయిఉన్నది. వేలంలో పాట పాడు కోనవలసినవారు వేలం తేదీన ఉదయం గం10.30ని నుండి పై కోర్టు వారి ఏదుట హాజరయి పాట పాడుకోనవచ్చును. మిగతా వివరముల హైకోర్టు నజరత్ ఆఫీసు నందు అడిగి తెలుసుకొనవలెను.

SCHEDULE FILED BY THE DHR

East Godavari District, Amalapuram SRO, Uppalaguptam Mandal, Gollavalli Grampanchayat, Gollavilli Village, Zeroiti Dry, an extent of **ac.0.10** cents out of full **ac.0.38** cents in R.S.No.238/2 bounded by.
East : Land of Kudupudi Danayya
South : Land of Donga Krishnamurty
West : Land of Defendant family
North : Land of Donga Veereswararao
D.H.R విలువ: 1,00,000/-
అమీనా విలువ : 5,00,000/-

చింతపల్లి అజయ్ కుమార్
అమలాపురం | అడ్వకేట్ అమలాపురం
30-11-2025 | Cell:9849864699

పాస్ పోర్టు పడిపోయినది

నా పేరు వరసాల మంగాదేవి భర్త: శ్రీనివాసరావు, విత్తనాలవారిపాలెం వన్నె చింతలపూడి డోర్ నెం. 5-1-95 అమలాపురం, నా పాస్ పోర్టు జిరాక్స్ తీయించుకొనేందుకు ది.05.11.2025 తేదీన మా ఇంటి వద్ద నుండి అమలాపురంలో జిరాక్స్ సెంటర్ కు వెళుతుండగా మార్గ మధ్యలో నా పాస్ పోర్టు నెం. **Y 5758435** పడిపోయినది. దయచేసి దొరికిన వారు నా అడ్రసుకు పంపించకోరు చున్నాను.

వరసాల మంగాదేవి
భర్త: శ్రీనివాసరావు
వన్నె చింతలపూడి,అమలాపురం మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
జిల్లా,పిన్:533201,సెల్:7661863776.